


నేటి దినపత్రిక

# సూర్య


www.suryaa.com

అన్నమయ్య

పేజీలు 8

శుక్రవారం | 22 ఆగష్టు 2025














# చమర్తికి పట్టం...ఊరూవాడా ఆనందం



- రాజంపేట నియోజకవర్గ వ్యాప్తంగా పసుపు శ్రేణుల సంబరాలు
- కేక్‌లు కట్ చేసి హర్షం వ్యక్తం చేస్తున్న శ్రేణులు
- అందరి వాడిని నియోజకవర్గముకు అందించారని చంద్రబాబుకు కృత్ఞతలు
- 2029లో రాజంపేటలో టీడీపీ జెండా ఎగర వేస్తాం అంటున్న తెలుగు తమ్ములు

**రాజంపేట, మేజర్ న్యూస్ :** రాజంపేట టిడిపి అసెంబ్లీ ఇంచార్జిగా అందరి వాడు,పార్టీ కి విధేయుడు,కార్యకర్తలకు అండగా ఉండే అందరి వాడు చమర్తి జగన్ మోహన్ రాజు ను నియమించినందుకు నియోజకవర్గ తెలుగు తమ్ముళ్లు టీడీపీ అధినేతకు ధన్యవాదాలు చెప్తూ నియోజకవర్గ వ్యాప్తం గా ఊరూవాడ సంబరాలు చేసుకున్నారు. పెద్ద ఎత్తున్న బాణా సంచ పేలుస్తూ,కేక్ లు కట్ చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలుగు తమ్ముళ్లు మాట్లాడుతూ కొంచెం ఆలస్యంగా అయినా అందరి వాడిగా ఉన్న వ్యక్తికి ఇంచార్జి ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని,చమర్తి ఆధ్వర్యం లో రాబోవు ఎన్నికలలో రాజంపేట నియోజకవర్గం లో టీడీపీ జెండా ఎగర వేస్తాం అని వారు తెలియజేస్తూ జై తెలుగుదేశం,జై చంద్ర బాబు,జై లోకేష్,జై చమర్తి అంటూ. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

నేడు ఘన స్వాగతం పలకనున్న టిడిపి శ్రేణులు : రాజంపేటటిడిపిఅసెంబ్లీ ఇన్చార్జిగా నియమితులైన తర్వాత తొలిసారిగా నియోజకవర్గంలోకి అడుగుపెడుతున్న చమర్తి జగన్మోహన్ రాజుకు భారీ ఘన స్వాగతం పలికేందుకు నియోజకవర్గ తెలుగుదేశం శ్రేణులు సిద్ధమయ్యారు. శుక్రవారం సిద్ధవటం మండలం నుండి మొదలుకానున్న భారీ ర్యాలీతో చమర్తి రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గంలో అడుగు పెట్టనున్నారు. ఈ మేరకు సిద్ధవటం నుండిరాజంపేటవరకుభారీ ర్యాలీ నిర్వహించేందుకు తెలుగు తమ్ముళ్లు సిద్ధమయ్యారు.









## ఈతకు వెళ్లి ముగ్గురు విద్యార్థులు మృతి







**రాజంపేట క్రైమ్, మేజర్‌న్యూస్:** రాజంపేట మండలం అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబీఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ముగ్గురు విద్యార్థులు ఈతకు వెళ్లి మృతి చెందారు.వివరాల్లోకెళ్తే బాలరాజు పల్లె చెయ్యేరి నదిలో నీరు ప్రవహిస్తూ ఉండటంతో సరదాగా ఈత కొట్టేందుకు వెళ్లిన ఎనిమిది మంది విద్యార్థులు ఈత కొడుతుండగా ప్రమాదవశాత్తు ముగ్గురు నీటిలో మునిగి మృత్యువాత పడ్డారు. అందులో ఒకరిని తోటి స్నేహితులు రక్షించే ప్రయత్నం చేశారు మరో ముగ్గురు ఈత రాకపోవడంతో గుంతల్లో ఊపిరి ఆడక మృతి చెందారు.రాజంపేట అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో " యం బి ఏ "చదువుతున్న రాజంపేట మండలం, గాలివారిపల్లి గ్రామానికి చెందిన సోంబతిన దిలీప్, మరియు కడప జిల్లా, ఒంటిమిట్ట మండలం, మంటపం పల్లి గ్రామానికి చెందిన కోత్తురు చంద్రశేఖర్ రెడ్డి, మరియు కడప జిల్లా, పోరుమామిళ్ల టౌన్, చిన్నప్ప వీధి లో నివాసమున్న పినరోత్ కేశవ్ లు, మృతి చెందారు.ఫైర్ సిబ్బంది వీరిని రక్షించారు.సహాయక చర్యల్లో రూరల్ పోలీసులు పాల్గొన్నారు. ఏఎస్పీ రామ్నాథ్ హెక్డే సంఘటన స్థలానికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. మృతి చెందిన వారిని రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.



## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించండి

**ములకలచెరువు మేజర్‌న్యూస్** : తంబళ్లపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ప్రధాన కార్యాలయం ముందు మండలంలోని అంగన్వాడీలు తమ సమస్యల సాధనకు ధర్నా నిర్వహించారు. గురువారం ఉదయం సిఐటియు పిలుపుమేరకు అంగన్వాడీలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు అధ్యక్షురాలు గౌరీ, కార్యదర్శి కరుణశ్రీ, మండల అధ్యక్షురాలు సులోచన లు మాట్లాడుతూ అంగన్వాడీలవేతనాలుపెంచిఆర్ఆర్ఎస్రద్దుచేసి మినీ సెంటర్ల జీవో ఇచ్చి మార్పులు చేర్పులుచేసిసంక్షేమ పథకాల అమలు తోబాటు గ్రాటివిటీ జి.వో లో మార్పులు చేయాలనిడిమాండ్ చేశారు. కేంద్రం 2014, రాష్ట్రం 2019 నుండి వేతనాలు పెంచకపోగా పని భారం మోపారన్నారు. పోషణ ట్రాకర్, బాల సంజీవని ఫోన్లుపనిచేయకపోగాఇచ్చిన ఫోన్లు నెట్వర్క్ లేక ఇబ్బందులు ఎదురవుతున్నట్లు చెప్పారు. ఇంకా పలు సమస్యలు వినతిపత్రాన్ని సిడిపిఓ సుజాత కు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడీలు, ఆయాలు పాల్గొన్నారు.



## బుద్ధినికొండలో ఎలాంటి కార్యక్రమాలకు అనుమతి లేదు

### – తహసీల్దార్ కిషోర్ కుమార్ రెడ్డి, తాలూకా సీఐ కళా వెంకటరమణ



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : బుద్ధుని కొండలో 23వ తేదీన ఎలాంటి కార్యక్రమాలకు తాము అనుమతి ఇవ్వలేదని తహశీల్దార్ కిషోర్ కుమార్ రెడ్డి,తాలూకా సిఐ కళా వెంకట్రమణ లు తెలిపారు.అంకిశెట్టిపల్లి పంచాయతీ, నల్లగుట్టలో మదనపల్లెకి చెందిన బాస్ నేతలు బుద్ధిని విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుని,బుద్ధుని కొండ అని నామకరణం చేసుకున్నారని,అయితే అక్కడ నెలన్నర క్రితం బుద్ధుని తల ధ్వంసం కావడంతో దానిపై కేసు నమోదు చేసి కేసును కూడా ఛేదించడం జరిగిందన్నారు.అయితే బుద్ధుని విగ్రహం ఏర్పాటు చేసిన నిర్వాహకులు దీనిపైన అతిగా స్పందించి నిరసనలు,దీక్షలు చేపట్టారని,23న బుద్ధిని నూతన విగ్రహాన్ని తిరిగి ప్రతిష్టిస్తామని సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేశారన్నారు.అయితే ఆ ప్రదేశం ప్రభుత్వ స్థలం కావున అక్కడ ఎవరికీ ఎలాంటి అనుమతులు లేవని,ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## ఖదీర్ హత్య కేసులో ఇరువురు నిందితుల అరెస్ట్



**మదనపల్లె రూరల్, మేజర్ న్యూస్ :** మదనపల్లె సిటిఎం రైల్వే స్టేషన్ వద్ద ఖదీర్ ను హత్య చేసిన నిందితులను పోలీసులు గురువారం అరెస్టు చేశారు.కదిరి రైల్వే సిఐ అశోక్ కుమార్ తెలిపిన వివరాలు. అన్న మయ్య జిల్లాలోని మదనపల్లె మండలం,సిటియం రైల్వే బ్రిడ్జ వద్ద నాలుగు రోజుల క్రితం వెస్ట్ బెంగాల్ చెందిన ఖదీర్ (30) దారుణ హత్యకు గురికావడం తెలిసిందే.ఈ ఘటనపై కేసు నమోదు చేసి,దర్యాప్తు అనంతరం,మదనపల్లె బసినికొండ నవోదయ కాలనీలో ఉండే పఠాన్ ఆసిఫ్ ఖాన్ (40) దేవళంవీధిలోని షేక్ మౌలాను అరెస్ట్ చేశామన్నారు.వీరు ఆర్థిక, వ్యక్తిగత కారణాలతో పాటు గంజాయి అక్రమ రవాణా విషయమై చేతులు కట్టేసి చిత్రహింసలు పెట్టి,కర్రలతో కొట్టి చంపడం జరిగిందన్నారు. అనంతరం మృతదేహాన్ని తీసుకెళ్లి సీఎం రైల్వే స్టేషన్ వద్ద పడేసి వచ్చారన్నారు.ఈ కేసులో ఇద్దరిని మదనపల్లెలో గురువారం అరెస్టు చేశామని తెలిపారు.

# రిజర్వేషన్ల ద్వారానే చట్టసభల్లో బీసీలకు సామాజిక న్యాయం

– బిఆర్ఎస్ శాశనమండలి ప్రతిపక్ష నాయకులు మదుసూదనాచారి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు ద్వారానే సామాజిక న్యాయం జరుగుతుందని బిఆర్ఎస్ శాశనమండలి ప్రతిపక్ష నాయకులు సిరికొండ మదుసూదనాచారి అన్నారు.గురువారం విజయవాడలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయాన్ని ఆయన సందర్శిం చారు.ఈ సందర్భంగా ఆయనకు జాతీయ బిసి సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ వ్యవహారాల ఇంచార్జ్ కర్రి వేణుమాధవ్,అఖిల భారతీయ స్వర్ణకార సంఘం జాతీయ కార్యదర్శి డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారిలు ఘనంగా స్వాగతం పలికి పుష్పగుచ్ఛం,శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సిరికొండ మదుసూధనాచారి మాట్లాడుతూ బిసిలు రాజకీయ పార్టీలకు ఓటు బ్యాంకుగానే పరిమితం కాకుండా ఉన్న బిసీలంతా సంఘటితమై ఏకతాటిపైకి రావాల్సిన సమయం వచ్చిందని పిలుపునిచ్చారు. దేశంలో 56 శాతం ఉన్న బీసీలకు చట్టసభలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతిపాదించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 340 అమలుచేసిన నాడే దేశంలో బహుజనులకు సామాజిక న్యాయం జరుగుతుందని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తాటికొండ రంగబాబు,తెలంగాణ విశ్వబ్రాహ్మణ సంఘం కోశాధికారి ఎయిర్ ఫోర్స్ రాగిపణీ రవీంద్ర చారి,ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ధనాలకోట శోభన్ బాబు,ప్రముఖ వాస్తు సిద్ధాంతితాటికొండనరసింహాచారి గంపలగూడెం, ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు మందడపు మనోహర్ తణుకు,ఎన్టీఆర్ జిల్లా విశ్వబ్రాహ్మణయువజననాయకులుతాటికొండ ప్రసాద్, పెద్దసంఖ్యలో బిసి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కలికిరి ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో సయ్యాటలాడుతున్న భారీ సర్పాలు

భయబ్రాంతులకు గురైన రోగులు



**కలికిరి మేజర్ న్యూస్:** కలికిరి మండలం కలికిరి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో రెండు భారీ సర్పాలు పట్టపగలు, సాయంత్రం నాలుగున్నరగంటలసమయంలోసయ్యాట లాడుతూ రోగుల కంట పడ్డాయి. సర్పాల సయ్యాట కనిపిందు కలిగించినప్పటికీ,నిత్యం వందలాది మంది వచ్చే ఆసుపత్రి ఆవరణలో సర్పాలు కనపడడం భయబ్రాంతులకు గురిచేస్తోందని రోగులు, ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలాఉండగాఆసుపత్రిప్రాంగణంలో శిథిలావస్థకు చేరుకున్న రెండు 104 వాహనాలను గత కొన్ని సంవత్సరాలుగాఅలాగేవదిలేయడంతోఅవి పాములకునిలయాలుగామారిసర్పాలసంతతి పెరగడానికి కారణం అవుతున్నాయని స్థానిక ప్రజలు తెలుపుతున్నారు.ఈవాహనాలనువేలంవేసిఅమ్మకం చేయడం ద్వారాప్రభుత్వానికిఆదాయంతోపాటుఅక్కడి నుంచి వాహనాలుతొలగించేప్రక్రియరెండు జరుగుతాయి. ప్రభుత్వాసుపత్రి వైద్యులు దీని పై దృష్టి సారించాలనిఅక్కడికి వచ్చే రోగులు కోరుతున్నారు. అంతేకాకుండాప్రభుత్వఆసుపత్రి చుట్టూ ఏపుగా పెరిగిన కంప చెట్లు, చెత్తా చెదారం తొలగిస్తే ఇలాంటి విష సర్పాలురాకుండాకట్టడిచేయవచ్చని కోరుతున్నారు.

# తప్పుడు పత్రాలు సృష్టించి మా స్థలాలను ఆక్రమించాలని చూస్తున్నారు

– మదనపల్లి డీఎస్పీ మహేంద్రకు బాధితుల వినతి – విచారించి న్యాయం చేస్తామని డిఎస్పీ హామీ



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** 20 సంవత్సరాల క్రితం కోళ్ల బైలు పంచాయతీ సర్వే నెంబర్ 605లో 2002 సంవత్సరంలో 50 మంది స్థలాలను కొనుగోలు చేసి మదనపల్లి సబ్ రిజిస్టార్ కార్యాలయంలో రికార్డులు కలిగి ఉండి చట్టబద్ధమైన యాజమాన్య హక్కులు కలిగి ఉన్న మా స్థలాలను కొందరు తప్పుడు పత్రాలు సృష్టించి ఆక్రమించాలని చూస్తున్నారని పలువురు బాధితులు గురువారం మదనపల్లి డి.ఎస్.పి మహేంద్రకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2002 సంవత్సరంలో తాము స్థలాలను కొనుగోలు చేశామని,ఆ స్థలాల్లో ఇటుక బట్టీలు,తాత్కాలిక ఇంటి నిర్మాణాలు చేశామన్నారు.అయితే ఈనెల 19వ తేదీ రాత్రి ఓ వ్యక్తి,కొంతమంది సహాయంతో ఇంటిలోకి ప్రవేశించి సామాన్లను ధ్వంసం చేశార న్నారు. కొంతమందిని పిలిపించుకొని దౌర్జన్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇందుకు ఓ హోంగార్డ్ వారికి వత్తాసు పలుకు తున్నాడన్నారని,తమ పై దుర్భాషలాడుతున్నారని ఆరోపించారు.మేమంతా చేనేత కార్మికులమని ఇంటి నిర్మాణాలు చేపట్టి మగ్గాలను అమర్చుకోవాలను కునే తరుణంలో ఇలా కొందరు వచ్చి దౌర్జన్యంగా మాస్థలాలను ఆక్రమించుకోవాలని చూస్తుండడంతో మాకు దిక్కుతోచలేదన్నారు.కావున ఈ విషయంపై విచారించి మాకు న్యాయం చేయాలని డిఎస్పికి విజ్ఞప్తి చేశారు.దీనిపై డిఎస్పి మాట్లాడుతూ ఎవరైతే దౌర్జన్యంగా ప్రవేశిస్తున్నారు వారిని పిలిపించి,విచారించి బాధితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఇతరుల స్థలాల్లోకి అక్రమంగా ప్రవేశించడం,భూ కబ్జాలకు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బాధితులు శ్రీకాంత్, భార్గవ్, శ్రీనివాసులు, రాజేంద్ర,చెంగలరాయుడు, నారాయణ,రామచంద్ర, రంగారెడ్డి, వెంకటరత్నం,రమాదేవి,శాంత కుమారి,రవణమ్మ,రెడ్డెప్ప రెడ్డి, రామ్మూర్తి, వెంకటరమణ భాగ్యలక్ష్మి,బయన్న తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

– డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.మహమ్మద్ రఫీ

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్** : పట్టణంలోని ప్రతిష్టాత్మక బెసెంట్ దివ్య జ్ఞాన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలోని వైద్య బృందం కళాశాలకు విచ్చేసి విద్యార్థినీ విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. మహమ్మద్ రఫీ మాట్లాడుతూ వానాకాలంలో దోమకాటు వలన,నీటి కాలుష్యం వలన మలేరియా, డెంగ్యూ, అతిసారా,కామెర్లు,క్షయ లాంటి వ్యాధులు వస్తాయి కాబట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమలు లేకుండా చేసుకోవడం ద్వారా ,వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యం కాపాడుకోవాలని పిలుపనిచ్చారు.ఇంకా ఆయన సీజనల్ వ్యాధులకు సంబంధించిన కారణాలు, నివారణ చర్యలపై క్షుణ్ణంగా అవగాహన లభించారు.సీజనల్ వ్యాధులు సంక్రమించినప్పుడు ఎక్కడా పోకుండా ప్రభుత్వ ప్రైమరీ హెల్త్ సెంటర్లకు,ప్రభుత్వ ఆసుపత్రులకు మాత్రమే పోయి వైద్య సహాయం పొందాలని,అక్కడ వైద్య



పరీక్షలు నిర్వహించడానికి అన్నిరకాల కిట్లు పరికరాలు,చికిత్సకు అన్ని రకాల ఔషధాలుఉంటాయనిఆయనవివరించారు.కార్యక్రమంలో మదనపల్లె వైద్యశాఖకు సంబంధించిన సబ్ యూనిట్ ఆఫీసర్ ఖలీల్ అహమ్మద్, హెల్త్ అసిస్టెంట్స్ టి.కిరణ్ కుమార్,కె.గంగయ్య గౌడ్,కె.సురేంద్ర, ఏఎన్ఎం ఎస్.నరసమ్మ,ఆశా ప్రోగ్రాంకు చెందిన కార్యకర్త ఎస్.దీప్తి,అధ్యాపక సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్మలిగిరాఘవరెడ్డి,అధ్యాపకులుడాక్టర్శైలజ,డాక్టర్ డి.శ్రీనివాసులు,డాక్టర్ జి.చిన్నారెడ్డిఇతర అధ్యాపకులు పెద్దఎత్తున విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# రైల్వే సహాయ మంత్రిని కలిసిన మేడా రఘునాథరెడ్డి



**రాజంపేట, మేజర్‌న్యూస్** : గురువారం ఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న ని మర్యాదపూర్వకంగా ఎంపీ రాజ్యసభ సభ్యులు మరియు తిరుపతి పార్లమెంట్ పరిధి పరిశీలకులు మేడా రఘునాథ రెడ్డి కలిశారు. కేంద్ర రైల్వే మంత్రి తో గుంతకల్ డివిజన్లో సౌత్ సెంట్రల్ రైల్వే పరంగా నందలూరులో బ్రిటిష్ కాలంలోనే లోకో షెడ్ ఏర్పాటు చేసి, అనేక రైల్వే కార్యాలయాలుకూడాఉన్నాయికానీ ఇప్పుడు అన్ని తరలిస్తున్నారు నందలూరుని రైల్వే పరంగా పూర్వ వైభవం కల్పించాలని అలాగే చెన్నైకి, హైదరాబాద్ కు మరియు ఢిల్లీ ముంబై వంటి ముఖ్యమైన పట్టణానికి వెళ్లడానికి నందలూరు మరియు రాజంపేట రైల్వే స్టేషన్ లో రైలు నిలుపుదల లేక హాస్పిటల్ కీ, ఉన్నత చదువుల కోసం విద్యార్థులు, వ్యాపారం కోసం ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారు మరియు చెన్నై డివిజన్‌లోని రెడ్డిపల్లె పురాతన రైల్వే స్టేషన్లలో ఒకటి. రెడ్డిపల్లె చుట్టూ ఉన్న దాదాపు 20 గ్రామాలు విద్యా సంస్థలు మరియు కార్యాలయాలు, సమీపంలోని మార్కెట్లు మొదలైన వాటికి వెళ్లడానికి ఈ స్టేషన్‌పై ఆధారపడతాయి. ఈ స్టేషన్ గుండా వెళ్ళే రైళ్లలో ఏవీ స్టాప్‌లు లేకపోవడంతోప్రజల ఇబ్బందులు పడుతున్నారు ప్యాసింజర్ రైలును స్టార్టింగ్ ఇవ్వవలసిందిగా ఎంపీ మేడా కేంద్ర రైల్వే మంత్రిని కోరడమైనది.

# వినాయక మండపాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి

– బి.కొత్తకోట సీఐ గోపాల్ రెడ్డి సూచనలు




**బి.కొత్తకోట, మేజర్‌న్యూస్:** ఈనెల 27వ తేదీ వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలో వినాయక మండపాలను ఏర్పాటు చేసుకునేందుకు పోలీసుల అనుమతి తప్పనిసరి అని బి.కొత్తకోట సీఐ గోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందూ పర్వదినాలలో వినాయక చవితి ఎంతో ముఖ్యమైందని,ఈ పం డుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, పోలీసు నిబంధనలకు లోబడే వేడుకలు నిర్వహించుకోవాలన్నారు.మండలంలో చాలా గ్రామాల్లో వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసుకోవడం ఆనవాయితీ అని,అందుకు వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్ స్టేషనులో అనుమతులను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.అదేవిధంగా ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని,లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేసి శబ్ద కాలుష్యం చేయరాదన్నారు.అంతేకాకుండా పర్యావరణానికి ముప్పు లేకుండా మట్టి వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వినాయక మండపాలు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కావున వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు సహకరించాలని వారు సూచించారు.

# నగర పంచాయతీ మేనేజర్ ఉన్నట్లా... లేనట్టా..!



రెండు నెలల నుంచి మేనేజర్‌గా ఉన్న టి.రాము

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** తంబళ్లపల్లి నియోజకవర్గం బి.కొత్తకోట నగర పంచాయతీకి మేనేజర్ ఉన్నట్లా... లేనట్టా అని పట్టణ ప్రజల సందేహం వ్యక్తం చేస్తున్నారు.నూతన మేనేజర్ బాధ్యతలు చేపట్టి రెండు నెలలు అయింది. అయినప్పటికీ అధికారులు లాగిన్లు,వెబ్ సైట్లు ఏవి కూడా మేనేజర్ లాగిన్‌లోకాకుండా జేఈవో చక్కబెడుతున్నారు. ముఖ్యంగా సిఎంఎస్, పిజిఆర్ఎస్ లాగిన్స్, ఈఆర్ పి డైలీ మెయింటెనెన్స్,కౌన్సిల్ ప్రియమన్స్,కౌన్సిల్ మినిట్ బుక్ ప్రజలకు సంబంధించిన పనులు,బిల్లులు తదితర కార్యకలాపాలుమేనేజర్‌లాగిన్‌ద్వారానేజరగాలి.అయితేనిబంధనలకు విరుద్ధంగాజేఈఓద్వారాఈ పనులను ఎంచక్కా,అనుమానం రాకుండా జరిపేస్తున్నారు. పూర్తిస్థాయి మేనేజర్ ఉన్నప్పటికీ జేఈవోతోనే పనులు చక్కబెట్టుతుండడం వెనుక ఉన్న మతలబు ఏమిటో అర్థం కావడం లేదు.ఇప్పటికైనా నగర పంచాయతీ కమిషనర్ ఈ విషయంపై ఆరా తీసి మేనేజరుకి సంబంధించిన లాగిన్ అధికారాలను అప్పగించాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.










## నేడు ఘన స్వాగతం పలకనున్న టిడిపి శ్రేణులు

రాజంపేట టిడిపి అసెంబ్లీ ఇన్చార్జిగా నియమితులైన తర్వాత తొలిసారిగా నియోజకవర్గంలోకి అడుగుపెడుతున్న చమర్తి జగన్మోహన్ రాజుకు భారీ ఘన స్వాగతం పలికేందుకు నియోజకవర్గ తెలుగుదేశం శ్రేణులు సిద్ధమయ్యారు. శుక్రవారం సిద్ధవటం మండలం నుండి మొదలుకానున్న భారీ ర్యాలీతో చమర్తి రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గంలో అడుగు పెట్టనున్నారు. ఈ మేరకు సిద్ధవటం నుండి రాజంపేట వరకు భారీ ర్యాలీ నిర్వహించేందుకు తెలుగు తమ్ముళ్లు సిద్ధమయ్యారు.




# చమర్తి కి పట్టం,,, ఊరూవాడా ఆనందం

- -రాజంపేట నియోజకవర్గ వ్యాప్తంగా పసుపు శ్రేణుల సంబరాలు
- -కేక్ లు కట్ చేసి హర్షం వ్యక్తం చేస్తున్న శ్రేణులు
- -అందరి వాడిని నియోజకవర్గముకు అందించారని చంద్రబాబుకు కృత్ఙతలు
- -2029లో రాజంపేటలో టీడీపీ జెండా ఎగర వేస్తాం అంటున్న తెలుగు తమ్ముళ్లు

**రాజంపేట, మేజర్ న్యూస్:** రాజంపేట టిడిపి అసెంబ్లీ ఇంచార్జిగా అందరి వాడు,పార్టీ కి విధేయుడు, కార్యకర్తలకు అండగా ఉండే అందరివాడు చమర్తి జగన్ మోహన్ రాజు ను నియమించినందుకు నియోజకవర్గ తెలుగు తమ్ముళ్లు టీడీపీ అధినేతకు ధన్యవాదాలు చెప్తూ నియోజకవర్గ వ్యాప్తంగా ఊరూవాడ సంబరాలు చేసుకున్నారు. పెద్దఎత్తున్న బాణాసంచ పేలుస్తూ, కేక్‌లు కట్ చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలుగు తమ్ముళ్లు మాట్లాడుతూ కొంచెం ఆలస్యంగా అయినా అందరి వాడిగా ఉన్న వ్యక్తికి ఇంచార్జి ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని,చమర్తి ఆధ్వర్యంలో రాబోవు ఎన్నికలలో రాజంపేట నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగర వేస్తాం అని వారు తెలియజేస్తూ జై తెలుగుదేశం,జై చంద్ర బాబు, జై లోకేష్,జై చమర్తి అంటూ. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.





# మదనపల్లె నియోజకవర్గానికి చేరిన హంద్రీ - నీవా జలాలు

– చిప్పిలి వద్ద కృష్ణమ్మకు జలహారతి ఇచ్చిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా – భారీగా తరలివచ్చిన కూటమి నాయకులు,ప్రజలు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** కృష్ణాజలాలు తాకిన వేళ మదనపల్లె నియోజకవర్గం పులకించింది. గురువారం హంద్రీ–నీవా నీరు మదనపల్లెకు చేరుకోవడంతో ఎమ్మెల్యే షాజహాన్ బాషా,హెచ్.ఎన్.ఎస్.ఎస్ ఎస్.ఈ విఠల్ ప్రసాదుతో కలిసి చిప్పిలి వద్ద జలహారతినిచ్చి కృష్ణమ్మకు ఘనస్వాగతం పలికారు.అదేవిధంగా అమ్మవారికి ఫలపుష్పాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ఏడాదిలో హంద్రీ–నీవా పనులను పూర్తి చేసి కృష్ణా జలాలతో రాయలసీమను సస్యశ్యామలం చేసిన అపర భగీరధుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు.గత వైసిపీ ప్రభుత్వం హంద్రీ–నీవా మరియు ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేస్తే,కూటమి ప్రభుత్వం సకాలంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి వ్యవసాయ రంగాన్ని సరికొత్త పుంతలు తొక్కిస్తోందన్నారు. కృష్ణాజలాలతో మదనపల్లి ప్రాంతం సస్యశ్యామలంగా మారుతుందన్నారు. భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయానికి అనుకూలంగా మారుతా యన్నారు.సీఎం చంద్రబాబు విజనరీతో రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమం పరుగులు పెడుతోందన్నారు.ఈ కార్యక్రమానికి తరలివచ్చి జయప్రదం చేసిన కూటమి నాయకులు,మహిళలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు జంగాల వెంకటరమణ,బొమ్మిశెట్టి పురుషోత్తం,ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) పచ్చిపాల రామకృష్ణ ఆచారి,రైస్ మిల్ శశి కుమార్,ముసలికుంట నాగయ్య, మండిపల్లి మధుసూదన్ రెడ్డి (జెసిబి),తమ్మిశెట్టి రామకృష్ణ,చిప్పిలి చెంద్రాయుడు,జెసిబి వేణు,గిరీష్ కుమార్,గుత్తికొండ త్యాగరాజు,దేవపట్ల ప్రసాద్,టెంపర్ రాజేష్,ప్రముఖ న్యాయవాది బాలజ్యోతి,దారం అనిత, దారం హరిప్రసాద్,ఓసూరి కిరణ్ కుమార్,దుబ్బిగాళ్ల భాస్కర్,మస్తాన్ వలి,పోలిశెట్టి వెంకటరమణ,రెడ్డి రాయల్, చల్లా చలపతి తదితరులు పాల్గొన్నారు.





# వీరబ్రహ్మేంద్రస్వామి ప్రథమ వార్షిక కుంభాభిషేకం

– వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ వైభవం – తెల్లవారు జ్వరం నుండి మొదలైన కంకర్యాలు





**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అత్యంత భక్తి శ్రద్ధలతో ఉభయ దాతలుచే వీరబ్రహ్మేంద్రస్వామి ప్రథమ వార్షిక కుంభాభిషేకం అంగరంగ వైభవంగా ఆలయ ధర్మకర్త కట్టా రామ్మోహన్ రావు, ఉభయ దాతలతో కలిసి నిర్వహించారు. మంగళ వాయిద్యాల నడుమ వేదమంత్ర పట్టణ నడుమ సువాసీనీల సహిత దేవాలయ ప్రవేశం గణపతి పూజ, స్వస్థ వాచనము, గోపూజ, పంచ గవ్వ పాశవ, కలిసస్థాపన, దేవాలయ ప్రదక్షిణము, ఆలయంలోని మూర్తులకు అభిషేకము, అగ్ని ప్రతిష్ట మూలమూర్తుల హెూమములు పూర్ణాహుతి కుంభాభిషేకములు మహా నైవేద్యములు నిర్వహించారు.కన్నుల పండుగగా వీరబ్రహ్మేంద్రస్వామి



కళ్యాణవైభవంకనులు విందుగా జరిగింది. ఆలయ ప్రధానఅర్చకులుసుబ్రమణ్యం శర్మ, రాజశేఖర్‌శర్మ, కైకర్యాలను ప్రత్యేక అలంకారాలను నిర్వహించి స్వామివారి కళ్యాణ మహెూత్సవం నిర్వహించారు. అన్న ప్రసాదాన్ని వచ్చిన భక్తులకు అందజేశారు. మండలపరిధిలోఇంతటిగొప్పఆలయాలు ఉండడం కళ్యాణ మహెూత్సవానికి మండపం అక్కడ ఏర్పాటు చేయడం పట్ల కళ్యాణ మహెూత్సవాలు కూడాఘనంగా నిర్వహించుకుం టున్నారు. ఆలయవిశిష్టతనువిచ్చేసిన భక్తులకు వివరించారు. కళ్యాణ మహెూత్సవంలో స్వామివారి అక్షింతలను భక్తులకు అందజేశారు. ఆలయ కమిటీ ధర్మకర్త సభ్యులు దగ్గరుండి అన్ని ఏర్పాట్లు చేశారు.

# ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్ పర్సనుగా కమ్మరి పార్వతమ్మ ప్రమాణస్వీకారం

– హాజరైె శుభాకాంక్షలు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి,కర్రి వేణుమాధవ్

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్ పర్సనుగా కమ్మరి పార్వతమ్మ ప్రమాణ స్వీకారం చేశారు.గురువారం విజయవాడ బీసీ భవన్ గొల్లపూడి నందు జరిగిన ఈ కార్యక్రమానికి అఖిల భారతీయ స్వర్ణకార సంఘం జాతీయ కార్యదర్శి డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి,జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఇంచార్జ్ కర్రి వేణుమాధవలు హాజరైె శుభాకాంక్షలు తెలిపారు.అలాగే పుష్ప గుచ్ఛాలు అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కుటమి ప్రభుత్వం,ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ బాబుల సహకారంతో విశ్వబ్రాహ్మణుల అభివృద్ధి కోసం కార్పొరేషన్ నూతన చైర్ పర్సనుగా ప్రమాణ స్వీకారం చేసిన కమ్మరి పార్వతీ కృషి చేయాలని కోరారు.రాష్ట్రంలో ప్రపంచీకరణ తర్వాత ప్రభుత్వాలు నుండి సహాయం పొందడంలో విశ్వబ్రాహ్మణులు వెనుకబడి ఉన్నారని,వారికి అన్నివిధాలుగా ప్రభుత్వం అండగా నిలిచి సహాయ, సహకారాలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందించడానికి వివిధ కార్యక్రమాలను విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్



ద్వారా చేపట్టవలసిందిగా నూతన చైర్ పర్సనుకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన తెలంగాణ టిఆర్ఎస్ శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదన చారిని డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# విజయవంతంగా మెగా జాబ్ మేళా



**రాజంపేట మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేటలో గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా విజయవంతంగా జరిగినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డా.పురుషోత్తమ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళాజరిగినట్లుఆయనతెలిపారు.ఈజాబ్‌మేళాలోపదికంపెనీలు పాల్గొన్నాయి. ఈ జాబ్ మేళాలో వివిధ ప్రాంతాల నుండి సుమారు 210 మంది ఉద్యోగార్థులు హాజరయ్యారని ప్రిన్సిపల్ తెలియజేశారు. వీరిలో నైపుణ్యం కలిగిన 71 మంది ఉద్యోగాలకు అర్హులు అయ్యారని ఆయన తెలిపారు. అర్హులైన వారికి నియామక పత్రాలు అందజేసినట్లు ప్రిన్సిపల్ తెలియజేశారు. కార్యక్రమంలో డిస్ట్రిక్‌ఎంప్లాయ్మెంట్ ఆఫీసర్ దోణప్ప, డిస్ట్రిక్ స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ డి.నాగార్జున, ఎ.పి.యస్.డి.సి. సీడాప్ స్టాఫ్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



# మండల సమాఖ్య అధ్యక్షురాలుగా రామలక్ష్మమ్మ

**ములకలచెరువు మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండల ఐకెపి మండల సమా ఖ్య అధ్యక్షురాలుగా రామలక్ష్మమ్మ మరో మారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఏపిఎం గంగాధర్‌ఆధ్వర్యంలో ఎంఎస్ సమాఖ్య ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెస్ ప్రెసిడెంట్గా రామలక్ష్మమ్మ, కార్యదర్శిగా నౌజియా, కోశాధికారిగా ప్రమీల, ఉప అధ్యక్షురాలుగా సరస్వతి, ఉప కార్యదర్శిగా లక్ష్మీదేవిలను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ మండలంలోని మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధికి కృషిచేస్తామనిమండలసమాఖ్యద్వారాప్రభుత్వ అభివృద్ధి పథకాలు ప్రతిగడపకు అందడానికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిసిలు కత్తి నరసింహులు, ఆదిలక్ష్మి, రమణ, మండలంలోని గ్రామ సమాఖ్య సభ్యులు, సంఘ మిత్రలు, మహిళా సంఘాలు పాల్గొన్నారు.



## రైల్వే కోడూరులో రాజంపేటను జిల్లాగా చేయాలని పోస్ట్ కార్డుల ద్వారా వినతి



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రాజంపేటను అన్నమయ్య జిల్లా కేంద్రం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కమిటీ సభ్యులు కు పోస్ట్ కార్డు లు వ్రాసి పంపుతున్నామని, తమవంతు బాధ్యతను నిర్వహిస్తున్నట్లు రాజంపేట కోడూరు న్యాయవాదులు కోర్టు ప్రాంగణంలో పోస్ట్ కార్డు ద్వారా తెలియజేశారు. ప్రతి ఒక్కరూనియోజకవర్గాలలో ఉన్న ప్రజలందరూ బాధ్యత తీసుకొని ఏ విధంగానైనా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని న్యాయవాదులు ఆకాంక్షించారు.గత ప్రభుత్వం ప్రతి ఒక రెవెన్యూ డివిజన్ ను జిల్లాగా చేస్తామని చెప్పి మోసం చేసిందని, ఇప్పుడు జిల్లాల విభజన చేస్తున్న సమయంలో రాజంపేట ను కూడా జిల్లాగా చేయాలని రైల్వేకోడూరు రాజంపేట చిట్వేలి పెనగలూరు పుల్లంపేట మండలాలకు చెందిన న్యాయవాదులు స్థానికులు ప్రభుత్వం నుంచిమంచిస్పందన రావాలని నియోజకవర్గాలలోని ప్రజలు కోరుతున్నారు.

## బాలపల్లి రేంజ్ ఫారెస్ట్ సిబ్బంది నల్ల బ్యాడ్జిలతో నిరసన



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు మండలం స్థానిక బాలపల్లి చెక్పోస్ట్ నందు ఇటీవల శ్రీశైలం శిఖరం చెక్ పోస్ట్ నందు విధులు నిర్వహించుచున్న ఫారెస్ట్ సిబ్బందిపై స్థానిక ఎమ్మెల్యే అనుచరులు చేసిన దాడికి నిరసనగా కోడూరు మరియు బాలపల్లి రేంజ్ సిబ్బంది నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలియజేయడమైనది బాధిత సహ ఉద్యోగులకు న్యాయ్యం జరిగే వరకు ఈ పోరాటం కొనసాగుతుంది అని తెలియజేయడం జరిగినది.

## మంతెన వెంకట సత్యనారాయణ రాజును కలిసిన టిడిపి సీనియర్ నాయకులు బొక్కసం సునీల్



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలం టిడిపి సీనియర్ నాయకులు బోక్కసం సునీల్‌నాకు అత్యంత ఆత్మీ యులు మాజీ శాసనమండలి సభ్యులు మంతెన వెంకట సత్యనా రాయణ రాజు అన్న ముఖ్య మంత్రి కార్యక్రమాల సమన్వ యకర్తగాసహాయ మంత్రి కాబి నెట్‌హోదాతోనియమితులై నందున హార్ధిక శుభాకాంక్షలు తెలియచేస్తూ ఆయనను కలవడం జరిగినది .

## వివాహ రిసెప్షన్‌లో మాజీ ఎమ్మెల్సీ బత్యాల

**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** బుధవారం యస్ ఆర్ కన్వెన్షన్ సెంటర్ రాజంపేట పట్టణంలో జరిగిన ఒక వివాహ రిసెప్షన్‌లో మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్‌రాయులు నూతన వధూవరులు అనిత,హరీష్‌లను ఆశీర్వదించారు. వారు టీడీపీ నేత, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి నరసింహ సోదరీమణి కుమార్తె వివాహానికిహాజరైనూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురుటీడీపీనాయకులు,కార్యకర్తలు,అభిమానులుతదితరులు పాల్గొన్నారు.



# సూపర్ సిక్స్ పథకాలతో కూటమి పాలన సూపర్ సక్సెస్

### సంక్షేమం, అభివృద్ధిని అడ్డుకోవడమే వైసిపి అజెండా – టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ వ్యాఖ్యలు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అభివృద్ధి,సంక్షేమాన్ని అడ్డుకోవడమే వైఎస్ఆర్సిపి అజెండా అని టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె. వెంకటేష్ పేర్కొన్నారు.గురువారం నిమ్మనపల్లి సర్కిల్ నందు గల టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్,మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డి,ఇంకా ఆ పార్టీ నాయకులు బాబు షూరిటి – మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు.వాస్తవానికి మోసం చేసింది వైసిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డేనన్నారు.మద్యపానం నిషేధం చేసి ప్రజలను ఓట్లు అడుగుతామని,సిపిఎస్ రద్దు చేస్తామని, అంగన్వాడీలకు వేతనాలు పెంచుతామని చెప్పి అన్నివిధాల మోసం చేశారన్నారు.దీంతో ఆ పార్టీకి 2024 ఎన్నికల్లో ప్రజలు 11 సీట్లకే పరిమితం చేశారని ఎద్దేవా చేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పాటైన అనంతరం ఏపీ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడుస్తోందన్నారు.సూపర్ సిక్స్ పథకాలతో కూటమి పాలన సూపర్ హిట్ కొట్టిందన్నారు.గత ప్రభుత్వం అమ్మఒడిని కుటుంబంలో ఒకరికే పరిమితం చేస్తే,మా ప్రభుత్వం తల్లికి వందనం కింద కుటుంబంలో ఎంతమంది ఉంటే అంతమందికి అమలు చేస్తోందన్నారు.రైతు భరోసా పథకం ద్వారా రూ.13 వేలు ఇస్తే,అన్నదాత సుఖీభవ ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు అందిస్తున్నామన్నారు.ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఒకేసారి 4 వేలు,6 వేలు,15 వేలు పెంచి అవ్వా, తాతలు,వితంతువులు,దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపామన్నారు.ఇంకా సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు,అన్న క్యాంటీన్లు,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాలతో ప్రతి కుటుంబం సంతోషంగా ఉందన్నారు.అధికారం చేపట్టి ఏడాదిలోని కృష్ణాజలాలను రాయలసీమకు విడుదల చేసి రతనాలసీమగా చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకేదక్కుతుందన్నారు.అందులో భాగంగానే ఎమ్మెల్యే షాజహాన్ బాషా చిప్పిలి వద్ద గంగమ్మకుజలహారతికార్యక్రమాన్ని నిర్వహించారన్నారు. గతంలో అమరావతినే రాజధానిగా కొనసాగిస్తామని హామీ ఇచ్చి,మూడు రాజధానుల పేరిట మోసం చేశారన్నారు.కూటమి పాలన పట్ల రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారని,పులివెందుల ఒంటిమిట్ట జెడ్పిటీసి ఉపఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శనమన్నారు.రాష్ట్ర ప్రజలకు మంచి జరుగుతుంటే వైఎస్ ఆర్సిపి నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకంలో రాష్ట్రం అంతటా తిరిగే అవకాశం కల్పించామన్నారు.తెలంగాణ, కర్ణాటకరాష్ట్రాల్లో ఈ పథకాన్ని జిల్లాలకే పరిమితం చేశాయని గుర్తుచేశారు.ఇకపోతే సూపర్ సిక్స్ పథకాలలో చెప్పినటువంటి హామీలను సైతం అమలు చేస్తున్నామన్నారు.చేనేత మగ్గాలకు 200,మరమగ్గాలకు 500 యూనిట్లు,నాయి బ్రాహ్మణులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తును అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.రాబోవు నాలుగు సంవత్సరాలలో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అగ్రపథాన నిలుపుతామని ఆయన స్పష్టం చేశారు.వైఎస్ఆర్సిపి నాయకుల మాటలు నమ్మే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలులేరని, ఇప్పటికైనా ఇటువంటి విధానాలకు ఆ పార్టీ నాయకులు స్వస్తి పలికి నిజమైన ప్రజా సమస్యలపై పోరాడాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చంద్రశేఖర్ నాయుడు,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో నిద్రాణమైన సృజనాత్మక శక్తిని వెలికితేయాలి



విద్యార్థులకుబహుమతులు అందిస్తున్న పసుపులేటి

**నందలూరు మేజర్‌న్యూస్:** విద్యార్థులలో నిద్రాణమైన సృజనాత్మక శక్తిని వెలికి తీసిన నాడు దేశములో మరో సర్ సీవీ రామన్ రాగలడని శ్రీ సరస్వతి విద్యాపీఠం ఉపాధ్యక్షులు డాక్టర్ పసుపులేటి శంకర్ అన్నారు. కడప జిల్లా ప్రొద్దుటూరులో రాయలసీమ స్థాయిలో శ్రీ సరస్వతి విద్యా పీఠం ఆధ్వర్యంలో శ్రీసరస్వతి విద్యమందిర్ లో జరిగిన రాయలసీమ స్థాయి జ్ఞాన విజ్ఞాన మేళలో విద్యార్థులు తయారుచేసి ప్రదర్శించిన విజ్ఞాన శాస్త్రఆవిష్కరణలను శంకర్ పరిశీలించిన అనంతరంవిద్యార్థులనుఅభినందించారు.ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ అంకిత భావము క్రమశిక్షణ సంకల్ప బలము విద్యార్ధి దశ నుంచి అలవరచు కోవాలన్నారు. విద్యార్థుల సాంకేతిక ప్రతిభను ఉపాధ్యాయులు కూడా గమనించి పిల్లల విషయమై తల్లితండ్రులతో చర్చించి ప్రోత్సహించాలన్నారు. రాయలసీమ నుంచి 252 మంది విద్యార్థిని విద్యార్థులు 22 మంది ఉపాధ్యాయులు ప్రదర్శనలోపాల్గొన్నారు.ఈసందర్భంగా విద్యార్థులకు 80 రకాల ఈవెంట్స్ నిర్వహించారు, విభిన్న సాంకేతిక ప్రదర్శనలు విద్యార్థులకు బహుమతులు ప్రసంశా పత్రాలు అందచేశారు. చిత్రములో పీఠం కార్యదర్శి లక్ష్మీరెడ్డి కార్యక్రమంలో శ్రీ సరస్వతి పీఠం నాకూ చెందిన పాలగిరి కేశవరెడ్డి, యనమల లక్ష్మీరెడ్డి , చిట్టెం రమేష్ సందు శివనారాయణ , యు వి సంజీవయ్య , తుపాకుల మధు, బాలిశెట్టి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడికు వేతనాలు పెంచాలని రైల్వే కోడూరులో సిఐటియు ధర్నా




**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూర్ ఐసిడిఎస్ ఆఫీసు వద్ద గురువారం సాయంత్రం నాలుగు గంటలకి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం దేశవ్యాప్తంగా బ్లాక్ డే సందర్భంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అంగన్వాడి వర్కర్లు ఆయాలకు, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలని గ్రాడ్యుటి జీవో సరి చేయాలని, మట్టి ఖర్చులు జీవో విడుదల చేయాలని, మినీ వర్కర్లు 18 వందల పోస్టులకు పదవ తరగతి లేదనే కారణంతో మెయిన్ సెంటర్ గా మార్చలేదని, క్వాలిఫికేషన్ రిలాక్షన్ ఇచ్చి, అనుభవం కారణంగా మెయిన్ సెంట్రల్ గా మార్చాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో అంగన్వాడీ ఆందోళన సందర్భంగా అప్పటి ప్రతిపక్ష నాయకుడు, నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకుప్పం దీక్షలకు వచ్చి మద్దతిచ్చి వేతనాల పెంచుతానని హామీ ఇచ్చారని ఏడాది దాటిన వేతనాలు పెంచలేదన్నారు. గత 42 రోజుల సమ్మె సందర్భంగా జూన్లో యూనియన్ ఆధ్వర్యంలో జీతాలు పెంచుతాం ప్రభుత్వ మినిట్స్ అమలు చేయాలన్నారు. యూనియన్ రాష్ట్ర నాయకులతో చర్చలు జరిపి ఇప్పటికైనా ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తూ సిడిపిఓ కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం జిల్లా అధ్యక్షురాలు, ఎస్ శ్రీలక్ష్మి, సిఐటియు మండల కార్యదర్శి పి జాన్ ప్రసాద్ సిఐటియు ప్రాజెక్టు వర్కింగ్ ప్రెసిడెంట్ రాధాకుమారి వనజ రాధా వెన్నెల దుర్గ శిరీష రోజా మైథిలి గాయత్రి జయ కుమారి ఈశ్వరమ్మ సుజాత కుమారి శంకరమ్మ లతా వాణి చెంచులక్ష్మి స్వర్ణ మునీంద్ర లతా ఏఐటియుసి నాయకురాలు సరోజ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## లింగ సమానత్వంపై మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో అవగాహన సదస్సు

### – హాజరైన మానవహక్కుల ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలు బండారు మంగమ్మ



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు గురువారం మొదటి సంవత్సర విద్యార్థులకు లింగ సున్నితత్వం,సాంఘికీకరణ మరియు లింగ ఆధారిత హింసపై అనే అంశంపై క్యాంపస్‌లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది.ఈ సెషన్‌ను అనకాపల్లిలోని మానవ హక్కుల ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలు బండారు మంగమ్మ ప్రసంగించారు.ఆమె లింగ సమానత్వం యొక్క ప్రాముఖ్యత,మానవ హక్కుల పట్ల గౌరవం మరియు సమాజంలో లింగ ఆధారిత హింసను ఎదుర్కోవాల్సిన తక్షణ అవసరాన్ని విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లింగ దృక్పథాలను రూపొందించడంలో సాంఘికీకరణ ఎలా కీలక పాత్ర పోషిస్తుందో మరియు విద్యార్థులు సమానత్వం మరియు సమ్మిళితత్వానికి మద్దతుదారులుగా ఉండాలన్నారు.ఇంటరాక్టివ్ సెషనులో విద్యార్థులు సందేహాలను నివృత్తి చేసుకోవడానికిఅందుబాటులోఉన్నసహాయ విధానాలనుఅర్థం చేసుకోవడానికి ప్రోత్సహించ బడ్డారు.ఈ ధోరణిక్యాంపస్‌లోనిఅన్ని విద్యార్థుల గౌరవం,సమానత్వం భద్రతను ప్రోత్సహించడానికి మిట్స్ యొక్క నిబద్ధతను బలోపేతం చేసింది.ఈ కార్యక్రమంలో యు.విజయ లక్ష్మీ,డాక్టర్ హేమలత పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసిన కూటమి సర్కార్



## – మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ విమర్శలు

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్** : రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసిందని,అధికారంలో ఉన్న లేకున్నా ప్రజ శ్రేయస్సు కోసం పని చేసే ఏకైక వ్యక్తి జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.గురువారం మదనపల్లె మండలం,బసినికొండ–1 పంచాయతీ నందు ఉప సర్పంచ్ బావాజాన్ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటి – మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిస్సార్ అహ్మద్ హాజరయ్యారు.ముందుగా వైసిపి సమన్వయకర్తకు బావాజాన్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.ఇందులో భాగంగా స్థానిక వైసిపి నాయకులతో కలిసి పోస్టర్లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం,సిఎం చంద్రబాబునాయుడు పాలనకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనకు మధ్య ఉన్న తేడా ఏమిటో ప్రజలకు వివరించారు.గతంలో జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు,ఇచ్చిన ట్రైంకు బటన్ నొక్కి ఖాతాలో డబ్బులు వేయడంపైన ప్రజల నుంచి మంచి స్పందన లభించింద న్నారు.నాడు అందిన సంక్షేమ ఫలాలు ప్రస్తుతం లేవని ప్రజలు వైసిపి నాయకులకు వివరించారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పరితపించిన నాయకుడు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అని,ఆయన మరోసారి సిఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ప్రజా స్పందన చుస్తే తెలుస్తుందన్నారు.రెడ్ బుక్ అంటూ వైసిపి నాయకులు, కార్యకర్తలు,చివరికి అక్రమ కేసుతో ఎంపి మిథున్ రెడ్డిని అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. వారు రెడ్ బుక్ రాజ్యాంగం నడిపిస్తే మనం గుడ్ బుక్ ద్వారా జగన్మోహన్ రెడ్డి 2.0లో కార్యకర్తలకు పెద్దపీట వేస్తారనివివరించారు.ఈకార్యక్రమంలో ఎపిఎండిసి చైర్ పర్సన్ షమీమ్ అస్లాం,తట్టి శ్రీనివాసులు రెడ్డి,దండుకరుణాకర్‌రెడ్డి,వెలుగు చంద్ర,బసిని కొండ –1 ఉప సర్పంచ్ బావాజాన్,ఎంపీటీసీ మేరీ,శారదారెడ్డి,కొత్తపల్లిమహేష్ బాబు,హబీబ్, ఎంపిటిసిముబీనా,మహబూబ్ బాషా,వార్డు మెంబర్లుఅమ్మాజాన్,విజయ్‌కుమార్ సుధాకర్, వినూతా భాయి,నాగమణి, పెద్దసంఖ్యలో వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

## – శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ నరసయ్య – ఆర్ఎస్‌యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్



**రాజంపేట, మేజర్‌న్యూస్** : సెప్టెంబర్ 12 నుంచి 14 వరకు జరిగే 10 వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని రాజంపేట లోని శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల అధినేత నరసయ్య చేతుల మీదుగా 10వ రాష్ట్ర మహాసభల కరపత్రాలు ఆర్ ఎస్ యు ఆధ్వర్యంలో గురువారం శ్రీ గాయత్రి జూనియర్ కళాశాలలో విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ వెనకబాటు తనంలో ఉన్న అన్ని ప్రాంతాల విద్యార్థులకు అండగా చేయూతగా ఉండడానికి 2014 జూలై 5 వ తేదీన ఏర్పాటయింది. ఆంధ్ర రాష్ట్రంలోని వివిధ జిల్లాలో నిర్మించాము. ఆంధ్ర రాష్ట్రానికి పరిమితం కాకుండా తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకి విస్తరించి దక్షిణ భారతదేశంలో విద్యార్థుల సమస్యలపై వెలుగెత్తి చాటుతున్న సంఘం ఆర్ ఎస్ యు. ఈ చరిత్రక నేపథ్యంలో 10వ రాష్ట్ర మహాసభలను నిర్వహించాలని భావించి ఎన్టీఆర్ జిల్లాలోని విజయవాడ నగరంలో 12 నుంచి 14 వ తేదీల్లో 10వ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నాము. ఈ మహాసభలకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి ప్రతినిధులు, విద్యార్థులు, మేధావులు, పాల్గొని దిగ్విజయంగా జయప్రదంచేయాలనివారుకోరారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు కిరణ్. సుకుమార్. ప్రవీణ్. సందీప్. మహమ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# చమర్తి రాజు నాయకత్వంతో మండల నాయకుల సంబరాలు



**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండల టిడిపి నాయకులు ఆధ్వర్యంలో రాజంపేట నియోజక వర్గ టిడిపి ఇన్చార్జి గా జగన్మోహన్ రాజు కు ఇవ్వడం తో అతని ఆర్ అండ్ బి బంగ్లా వద్ద కేక్ కట్ చేసి బాణసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడురాష్ట్రవిద్యాశాఖమంత్రినారాలోకేష్‌బాబులు కలసి పార్టీ బలోపేతానికి, రాజంపేట అభివృద్ధి దృష్టిలో ఉంచుకొని చమర్తి జగన్ మోహన్ రాజు కు ఇన్చార్జి పదవి ఇవ్వడం హర్షించబడ విషయం అని అన్నారు. చమర్తి జగన్ మోహన్ రాజు అందరినీ కలుకొని పోయే మంచి మనస్తత్వం కలిగిన వ్యక్తి గా అందరికీ సుపరిచితుడు అని అన్నారు. ఆయన ఆధ్వర్యంలో మండల అభివృద్ధికిమావంతుసహాయసహకరాలతో ముందుకు పోవడం జరుగుతుందని అన్నారు. రాజు ఆధ్వర్యంలో నియోజక వర్గంలో పార్టీ రాబోవు ఎన్నికల రాజంపేట నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగర వేయడం జరుగుతుందని తెలిపారు. నియోజక వర్గం స్థాయి లోని అన్ని మండలాల్లో రాజుఅన్నివర్గాల నాయకులను కలుపుకొని పోవే వ్యక్తి ఉన్నారు. మొన్న జరిగిన ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో తనదైన ముద్ర వేసి తెలుగు దేశం పార్టీ విజయానికిదోహదంచేశారు. ఒంటిమిట్ట లో తెలుగు దేశం పార్టీ జెండా నిలిపి చరిత్రరాసినవ్యక్తిగాగుర్తింపుతెచ్చారుఅని మండల టిడిపి నాయకులు అన్నారు.

# బాలకార్మిక,బాల్యవివాహాల రహిత సమాజాన్ని నిర్మిద్దాం

## – అన్నిశాఖల అధికారులతో కలసి సమన్వయంతో పనిచేస్తాం – పోర్డ్ సంస్థ డైరెక్టర్ జిల్లా లలితమ్మ స్పష్టం



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి పోర్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ జిల్లా లలితమ్మ ఆధ్వర్యంలో మండలస్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు.గురువారం జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మదనపల్లి ఐసిడిఎస్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారిని సునీత హాజరయ్యారు. ఇందులో భాగంగా ఆమె మాట్లాడుతూ పిల్లల సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.కుటుంబంలో వివక్షత తొలగి తల్లితండ్రులలో మార్పు రావాలని ఆకాంక్షించారు. బాల్యవివాహాల నియంత్రణకు కుటుంబ వ్యవస్థ నుండే పునాదులు పడాలన్నారు.మదనపల్లి డివిజనల్ లేబర్ ఆఫీసర్ ఇర్ఫాన్ హుస్సేన్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అన్నిశాఖల అధికారులు కలసికట్టుగా కృషి చేస్తే బాల కార్మికులను సంపూర్ణంగా నిర్మూలించవచ్చునన్నారు.ఫోర్డ్ స్వచ్ఛంద సేవ సంస్థ డైరెక్టర్ జిల్లా లలితమ్మ మాట్లాడుతూ తల్లిదండ్రులకు విద్య యొక్క ప్రాధాన్యత తెలిసినప్పుడే వారు వారి పిల్లలను విధిగా పాఠశాలకు పంపుతారని పేర్కొన్నారు.తల్లిదండ్రుల్లో మార్పు కోసం ఎంతవరకైనా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.మహిళా సంరక్షణ కార్యదర్శులు అందరూ కూడాతల్లిదండ్రులలోమార్పు ప్రాధాన్యమ న్నారు. ప్రతి ఒక్కరూ వారి పరిధిలో ఉండే కుటుంబాలలోని ప్రతి కిశోర బాలికను ట్రాక్ చేసి 18 సంవత్సరాలు పూర్తయ్యే వరకు సంపూర్ణంగా విద్యను అభ్యసించే దాకా పర్యవేక్షించాలని నిర్ణయించారు. బాల కార్మికుల లేని,బాల్య వివాహాలు జరగని నవ సమాజ నిర్మాణం కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని తీర్మానించారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి జిల్లా హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ సౌమ్య పల్లవి,మదనపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్‌శ్వేత,రవీంద్ర,సచివాలయాల మహిళా సంరక్షణ కార్యదర్శులు,ఫోర్డ్ సంస్థ ప్రోగ్రాం కో–ఆర్డినేటర్‌నిర్మల,అల్తాప్ బాషా,జలజాక్షి, జయలక్ష్మి, సుభాషిణి,స్వర్ణ,ఎం.నరసింహులు పాల్గొన్నారు.

# అర్హులైన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు...



## ప్రిన్సిపాల్ ఎం నాగరాజు

**ములకలచెరువు మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లెలోనిటి ఎన్ వెంకట సుబ్బారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ఐటిఐ లో టెన్త్ పాస్ అయిన విద్యార్థులు చదువుకుని భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు పొందాలని ఐటిఐ ప్రిన్సిపల్ ఎం నాగరాజు పిలుపునిచ్చారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఐటిఐలో మూడో దఫా అడ్మిషన్లు కోరుతున్నామని ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 26వ తేదీ లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థి తప్పనిసరిగా గవర్నమెంట్ ఐటిఐ నందు సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేయించుకోవాలని అనంతరం 29వ తేదీన ఐటిఐ లో జరిగే కౌన్సి లింగ్లో తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో అడ్మిషన్లు పొందాలని సూచించారు. తంబళ్లపల్లె ఐటిఐ లో గతంలో చదువుకున్న విద్యార్థులు ఎంతో ఉన్నతస్థాయి చేరి ఉద్యోగ అవకాశాలు పొందారని అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఓ ప్రకటనలో కోరారు.

# ప్రతి గ్రామంలో పారిశుద్ధ్యనికి పెద్దపీట



**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్** : తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లి పంచాయతీలో పారిశుద్ధ్యానికి పెద్దపీట వేసినట్లు కార్యదర్శి శ్రీనివాసరావు తెలిపారు. కోసువారిపల్లి లోని వీధులలో సేకరించిన తడి, పొడి చెత్తను వేరు చేయించి డంపింగ్ యార్డ్ కు తరలించి ఎరువు తయారీకి శ్రీకారం చుట్టారు. అదేవిధంగా మురికినీటి కాలువలు శుభ్రం చేయించి దోమల నివారణకు బ్లీచింగ్ పిచికారి చేయించారు. తాగునీటి వనరులు క్లోరినేషన్ చేయించి ప్రజలకు ఆరోగ్య సూత్రాలతో పాటు పారిశుద్ధ్యం పై అవగాహన కల్పించారు. ప్రతినిత్యం గ్రీన్ అంబాసిడర్లు పారిశుద్ధంపై శ్రద్ధ వహించాలని సూచించారు.

# కొత్త బార్ అండ్ రెస్టారెంట్‌కు నోటిఫికేషన్




**రాజంపేట మేజర్‌న్యూస్ :** రాజంపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధి నందు 2 బార్లకు నోటిఫికేషన్ వెలువడినట్టు ఎక్సైజ్ సూపర్డెండెంట్ రాయచోటి జి.మధుసూదన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. గురువారం రాజంపేట నందుగల పాత ఎ4 షాపు లైసెన్సులు మరియు ఇంతకు మునుపు బారు నడిపిన వారు మరియు కొత్త వ్యక్తులతో బార్ల నోటిఫికేషన్ గురించి అవగాహన కల్పించడం జరిగినట్లు రాజంపేట ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మల్లికా తెలిపారు. రాజంపేట మున్సిపాలిటీ పరిధి నందు 2 బార్లకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ అయినాయని ఆసక్తి గలవారు ఈనెల ఆగస్టు 26 తారీకు సాయంత్రం ఐదు గంటల లోపు అప్లై చేసుకోవాలని ఆసక్తి గలవారు ఈ కింద ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు ఆమె తెలిపారు.ఎక్సైజ్ సూపర్డెంట్ రాయచోటి జి మధుసూదన్ ఫోన్ నెంబర్–7989216381 ఎం మల్లిక ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రాజంపేట ఫోన్ నెంబర్ 9440902595

# రాజంపేట ఆర్టీసీ డిపోలో బస్సు పాసులు జారీ చేసే కౌంటర్ నిర్వాహకుడు సస్పెండ్



**రాజంపేట, మేజర్ న్యూస్:** రాజంపేట ఆర్టీసీ డిపోలో విద్యార్థులకు బస్సు పాసులు జారీ చేసే కౌంటర్ నిర్వాహకుడినివిధులనుంచి తొలగించామని ఆర్టీసీ డిఎం రమణయ్య గురువారం వెల్లడించారు. పాసుల జారీలో అదనపువసూళ్లు చేస్తున్నట్లు విద్యార్థుల నుంచి ఫిర్యాదులు అందడంతో కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదేశాల మేరకు విచారణచేపట్టిఆయననువిధులనుంచి తొలగించామని చెప్పారు. ఏ. ఎన్.ఎల్ పార్సెల్ డెలివరీలో అదనపు వసూళ్లు తన దృష్టికి వచ్చిందని తెలిపారు.


రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్‌ఛార్జిగా నియమితులై తొలిసారిగా రాజంపేట నియోజకవర్గంలో
అడుగుపెడుతున్న మా ప్రియతమ నాయకుడు
శ్రీ చమర్తి జగన్‌మోహన్ రాజు గారికి
స్వాగతం - సుస్వాగతం
యం. భానుగోపాల్ రాజు
వై. రెడ్డెప్ప రెడ్డి
యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి
కె. రామ్మోహన్ రెడ్డి
యం. అమరేశ్వర రాజు
మల్లి నాగార్జున అచారి
సర్పంచ్
యర్రపురెడ్డి శ్రీధర్ రెడ్డి
రామచంద్ర
కె. జయరాం యాదవ్
పి. రవి నాయుడు
దుర్గం ఆంజనేయులు
సి. నాగ సుబ్బమ్మ
యం. సుధాకర్
టి. సురేంద్ర
టి. ధర్మా రెడ్డి
టి. ఈశ్వర్ రెడ్డి
టిడిపి సీనియర్ లీడర్
వై. ఆంజనేయులు రెడ్డి
వీరామృత నాయుడు
కె. నాగప్ప నాయుడు
పి. చలపతి
యం. రామచంద్ర
ఆర్. గంగయ్య
బి.సి. నాయకులు
సాయికుమార్ రాజు
పి. సురేష్ నాయుడు
కల్లూరి ప్రతాప్ రెడ్డి
యం. రామక్రిష్ణరాజు
రెడ్డెప్ప నాయుడు
సీతారామిరెడ్డి
సత్య
రాచరాయుడు
వీరబల్లి మండలం, అన్నమయ్య జిల్లా


మన రాజంపేటకు మొదటిసారి నియోజకవర్గ ఇన్చార్జ్ హోదాలో విచ్చేయుచున్న
గౌరవ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు గారికి
స్వాగతం సుస్వాగతం.
రేవూరి వేణుగోపాల్
టి.ఎన్.ఎస్.ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
రాష్ట్ర ప్రోగ్రామ్స్ కో ఆర్డినేటర్
పోలి శివకుమార్
టి.ఎన్.ఎస్.ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు రాజంపేట
TELUGU NADU STUDENT'S FEDERATION
T.N.S.F.

# రెవెన్యూ సిబ్బంది నిజాయితీ,పారదర్శకతతో సేవలు అందించాలి



**మదనపల్లె,మేజర్‌న్యూస్** : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరించిన విజ్ఞప్తులు,భూముల రీ సర్వే,భూ వివాదాల పరిష్కారం,రికార్డుల అప్డేషన్ వంటి రెవెన్యూ అంశాల్లో కీలక పాత్ర పోషించి నిబద్ధతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. గురువారం మదనపల్లి - పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల నందు రెవెన్యూ పరిపాలనలో పారదర్శకత,సమయ పాలన,ప్రజా సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధితో పని చేయడంపై రెవెన్యూ శాఖ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సమావేశానికి జాయింట్ కలెక్టర్ రాజేంద్రన్,మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి,ఏడి సర్వేయర్ భరత్ కుమార్,మదనపల్లి డివిజన్ మండల తహసీల్దార్లు, ఇతర రెవెన్యూ సిబ్బంది హాజర య్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థలో తీసుకోవలసిన జాగ్రత్తలు,ప్రజాసేవ పట్ల విధే యత,బాధ్యతల గురించి స్పష్టమైన మార్గదర్శకాల తో దిశానిర్దేశం చేశారు.ముఖ్యంగా రీ - సర్వేలో జాయింట్ ఎలిమెంట్స్ తగ్గించే విధ ంగా చూడాలని,రీ - సర్వేలో అనవసరంగా జాయింట్ ఎలిమెంట్స్ పెడితే రైతులు,భూస్వా ములు ప్రభుత్వ పథకాల పొందేందుకు వారికి అనేక ఇబ్బందు లకు గురికావాల్సి వస్తుందని తెలిపారు.ప్రభుత్వ భూములు కాలిబాట,పాదదారి మార్గం,బండి దారి,నీటివనరులు,చెరువులు,ఎలాంటి ఆక్రమణ లకు గురికాకుండా తగు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.రెవిన్యూ శాఖలో కొంతమంది అధికారులు నిర్లక్ష్యం,అవినీతి కారణంగా రెవెన్యూ శాఖకు ప్రతికూలత రాకుండా ప్రతి ఒక్కరు నిజాయితీగా,బాధ్యతగా వ్యవహరించి ప్రజాసేవలో పారదర్శకత చూపాలన్నారు.విధుల పట్ల నిర్లక్ష్యం చూపితే,ఉద్యోగ భద్రత కోల్పోవాల్సి వస్తుందని పనులు సరిగా చేయని వారిపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు.ఈ కాన్ఫరెన్స్ ద్వారా అధికారులు,సిబ్బంది ప్రజలకు మరింత చేరువగా ఉండి,పారదర్శకంగా పనిచేసేలా ప్రోత్సాహం లభిస్తుందని,ప్రజల సేవే రెవెన్యూ శాఖ ప్రధాన లక్ష్యమని అధికారులు పునరుద్ఘాటించారు.పీజీ ఆర్ఎస్ ద్వారా స్వీకరించిన వినతులు,రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ వివాదాల దరఖాస్తులు, భూముల రీ సర్వే,రికార్డుల అప్డేషన్,సుమోటో ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్ వెరిఫికేషన్,ఏడి ఎస్ బి పోర్టల్,రస్తా వివాదాలు అంశాల్లో రెవిన్యూ సిబ్బంది కీలక పాత్ర పోషించాలన్నారు.ప్రతి అధికారి నిజాయితీ,పారదర్శకతతో సేవలు అందించి రెవెన్యూ శాఖకు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. ప్రజలను కార్యాల యాలకు పదేపదే తిప్పుకోవడం,నిర్లక్ష్యపు సమాధానాలు ఇవ్వకుండ మెరుగైన సర్వీసులు అందిస్తే రెవెన్యూ సిబ్బందికి తద్వారా జిల్లాకు, ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు.అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి ఎవరూ ఇబ్బంది పడకుండా రెవెన్యూ సేవలు అందేలా చూడాలని అధికారు లను ఆదేశించారు.రెవెన్యూ ఉద్యోగులందరూ ప్రజలకు జవాబుదారీ తనంతో పని చేస్తూ ప్రజల వినతులను నిర్దిష్ట కాలపరిమితిలోగా పరిష్కరించా లన్నారు.సమయపాలనతోపాటు పారదర్శకంగా సేవలు అందించాలన్నారు. గత సంవత్సరం కంటే ఈ ఏడాది రెవెన్యూ అంశాల్లో మెరుగ్గా పని చేసి మంచిపేరు తీసుకురావాలన్నారు.ప్రతి రెవెన్యూ అధికారి తన పనిలో బాధ్యత,క్రమశిక్షణ, నిబద్ధతతో వ్యవహరించాలని సూచించారు.వివిధ రెవెన్యూ అంశాల్లో నిర్దేశించిన శిక్షణా కార్యక్ర మాల ద్వారా అధికారులు తమ పనితీరును మరింత మెరుగుపరచి,ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలన్నారు.రెవిన్యూ శాఖ ద్వారా ప్రజలకు వేగవంతమైన సేవలు అందిస్తే జిల్లాకు,ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని కలెక్టర్ఆశాభావం వ్యక్తం చేశారు.అంతకుముందు రెవెన్యూ అంశాలకు సంబంధించి వివిధ రకాల సేవలను అత్యంత వేగవంతంగా అందించే విధంగా వివిధ రకాల యాప్ లను టెక్నాలజీని వినియోగించుకుని అత్యంత నాణ్యతమైన, త్వరితగతిన పనులు చేసి పారదర్శకమైన పాలన అందించే విధంగా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ అధికారులకు సమగ్ర శిక్షణ ఇచ్చారు.




# రెడ్ బుక్ పాలనతో ఏపీలో ప్రజాస్వామ్యానికి ముప్పు

- మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆందోళన





**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** రెడ్ బుక్ పాలనతో ఏపీలో ప్రజాస్వా మ్యానికి ముప్పు పొంచి ఉందని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆందోళన వ్యక్తం చేశారు.గురువారం మదనపల్లె మండలం,కొండమర్రిపల్లిలో పంచాయతీ టిఎన్ఆర్ కాలనీ నందు వైసీపీ నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు,ఎంపిటిసి నీరుగట్టి మేరీ కిశోర్ ఆధ్వ ర్యంలో బాబు ష్యూరిటి - మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నిస్సార్ అహ్మద్ ముఖ్యఅతిథిగా హాజరు కాగా స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు.అధికారంలో ఉన్న లేకున్నా ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే ఏకైక వ్యక్తి జగన్మోహన్ రెడ్డి మాత్ర మేనని ప్రజలు గ్రహించారని,మళ్ళీ జగన్మోహన్ రెడ్డి సిఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని,ప్రజా స్పందన చుస్తే తెలుస్తుందన్నారు. నాటి జగన్మోహన్ రెడ్డి పాలనకు నేటి చంద్రబాబునాయుడు పాలనకు తేడా ఒకటిన్నర సంవత్సరానికే ప్రజలకు అర్దమైందన్నారు.వైసిపి అధిష్టానం ఆదేశాల మేరకు మదనపల్లెనియోజకవర్గంలోఇప్పటివరకుమదనపల్లె టౌన్,రామసముద్రం, నిమ్మనపల్లెలో దిగ్విజయంగా బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ పేరుతో చంద్రబాబు మేనిఫెస్టోను ప్రజలకు గుర్తుకు చేస్తూ చేపట్టిన కార్యక్రమం చేపట్టడం జరిగిందని వెల్లడించారు.ప్రతి ఇంటికి సిఎం చంద్రబాబునాయుడు మోసాన్ని తీసుకెళ్ళడం జరుగుతోందని,ఇందులో గ్రామ స్థాయి నాయకులు,కార్యకర్తలదే కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. చంద్రబాబునాయుడు 5 కోట్ల మంది ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కి ప్రజలను వెన్నుపోటు పొడిచారని విమర్శలు గుప్పించారు.మంచి ప్రభుత్వం అంటూ ప్రజలను మోసం చేస్తున్నారని,ఇది ప్రజలను ముంచే ప్రభుత్వం అనే విషయాన్ని ప్రజలు గ్రహించాలని కోరారు.రెడ్ బుక్ అంటూ వైసిపి నాయకులు, కార్యకర్తలు,చివరికి అక్రమ కేసుతో ఎంపి మిథున్ రెడ్డిని అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు.ఈ కార్యక్రమంలో ఎపి ఎండిసి చైర్ పర్సన్ షమీమ్ అస్లాం,తట్టి శ్రీనివాసులు రెడ్డి,దండు కరుణాకర్ రెడ్డి,వెలుగు చంద్ర,సీనియర్ నాయకులు నీరుగట్టి వెంకటరమణ,ఇస్మాయిల్,శారదా రెడ్డి,మాధవ రెడ్డి,హబీబ్,కొత్తపల్లె మహేష్ బాబు,కిషోర్,తట్టి శ్రీనివాసులు రెడ్డి,మాజీ షేక్ ఇస్మాయిల్,వార్డు మెంబర్ అమ్ములు,నారాయణమ్మ,శారద రెడ్డి,సుధాకర్,మధు,వినూతబాయి పెద్ద సంఖ్యలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వందశాతం ఉత్తీర్ణత పునరావృతం కావాలి



**సంబేపల్లి మేజర్ న్యూస్** : సంబేపల్లి ఆదర్శ పాఠశాలలో పదవ తరగతిలో ఇంటర్మీడియట్లో 100% ఉత్తీర్ణత సాధించాలని అసిస్టెంట్ అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పివిఎన్ కుమార్ పేర్కొన్నారు.గురువారం. ఆదర్శ పాఠశాల కళాశాలను ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల నమోదు శాతం,హాజరు శాతాన్ని పరిశీలించారు .వీటిని నిరంతరం పర్యవేక్షించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. టీచింగ్ నాన్ టీచింగ్ స్టాప్ పాఠశాలకు వచ్చే సమయాన్ని బయటకు వెళ్లే సమయాన్ని పరిశీలించారు . విద్యార్థుల హాజరు,తరగతి గదులు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు విద్యార్థుల నోట్ పుస్తకాలు టెక్స్ట్ పుస్తకాలను పరిశీలించి అభినందించారు ఇంకా మంచిగా పురోగతి చెందాలని సూచించారు ఉపాధ్యాయులతో ముఖాముఖి నిర్వహించి విద్యార్థులకు అర్థమయ్యేలా సరళ రీతిలో బోధన అందించాలని తెలిపారు,విద్యాశక్తి క్లాసుల పనితీరు,ఎంసెట్, జేఈఈ, నీట్, ఎన్ ఎన్ ఎం ఎస్ తరగతుల నిర్వహణ గురించి సమీక్షించారు. అనంతరం స్టాఫ్ మీటింగ్ నిర్వహించి ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కష్టపడి 100% ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనాన్ని అందించాలన్నారు. పాఠశాల మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి నుంచి మామిడి రైతులకు అవగాహనలు

**సుండు పల్లె మేజర్‌న్యూస్ :** ఉద్యాన వన శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి మామిడి తోటలలో యాజమాన్య పద్ధతులపై మామిడి రైతులకు అవగాహనా సమావేశాలు నిర్వహిస్తున్నట్లు మండల ఉద్యన అధికారి వనిత బాయి తెలిపారు. సుండుపల్లి పంచాయతీ ఈడిగపల్లి సచివాలయం లో శు క్రవారంఉదయం10.30గంటలకు,మధ్యాహ్నంపేదినేనికాలువలో శాస్త్రవేత్త లతో రైతులకు మామిడి కోత తర్వాత తీసుకోవలసిన యాజమాన్య పద్ధతులు పైనశిక్షణాకార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం మాచి రెడ్డి గారి పల్లి, మధ్యాహ్నం ముడంపాడు గ్రామాలలో నిర్వహించు శిక్షణ కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# పెద్దపల్లి శేఖర్‌ని సత్కరించిన ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు వేలూరు పురుషోత్తం

**పీలేరు మేజర్‌న్యూస్ :** తిరుపతి పర్యటనలో భాగంగా అన్నమయ్య జిల్లా రాయచోటి నుండి తిరుపతికి వెళుతున్న ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి శేఖర్ ని పీలేరు నియోజకవర్గం ఏపీ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ నాయకులు పురుషోత్తం, గురు ఆధ్వర్యంలోని ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు పీలేరు పట్టణంలో పెద్దపల్లి శేఖర్ ని మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి శేఖర్ మాట్లాడుతూ బలహీన వర్గాలకు చెందినటువంటి దళితులకు ఎటువంటి సమస్యలు వచ్చిన ఏపీ ఎమ్మార్పీఎస్ తరపున వారికి అండగా నిలబడతామని సమస్యల పైన పోరాడుతామని దళితులపై ఇటీవల జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని, దళిత గిరిజనులు కూడా ప్రజాస్వామ్యంలో భాగమని వారిని కూడా గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వపైన ఉందని, నామినేటెడ్ పోస్టులు భర్తీలో రాయలసీమలో ఉన్నటువంటి దళిత, గిరిజనులకు న్యాయం చేయాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలోఅన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఎద్దులపల్లి చెన్నకేశవులు, యువజన అధ్యక్షులు పెద్దపల్లి అశోక్ కుమార్, అమృతపురి శ్రీనివాసులు,రామాపురం మండల గౌరవ అధ్యక్షులు వంగిపురం రమణయ్య, కృష్ణయ్య, రూపేష్, గుర్రప్ప, హరినాథ్, భానుప్రకాష్ మరియు ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మదనపల్లెలో పరవళ్లు తొక్కిన హంద్రీ - నీవా జలాలు



## - హర్షం వ్యక్తం చేసిన కూటమి నాయకులు

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు కలయినటువంటి హంద్రీ-నీవా సుజలస్రవంతికి గురువారం స్థానిక శాసనసభ్యులు షాజహాన్ బాషా జలహారతి ఇవ్వడం చాలా సంతోషదాయకమని బీజేపీ కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ఓసూరి కిరణ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.ఆనాడు స్వర్గీయ ఎన్టీఆర్ రాయలసీమ ప్రాంతానికి మేలు చేసే హంద్రీ-నీవా,గాలేరు-నగరితెలుగుగంగ ప్రాజెక్టులు చేపట్టడం జరిగిందన్నారు.కానీ అనేక కారణాల వల్ల వాయిదా పడ్డటువంటి హంద్రీ - నీవా జలాలు నేడు రావడం పడమటి ప్రాంత రైతులకు అత్యంత ప్రయోజనకరమని కొనియాడారు. ఇప్పటికే తంబళ్లపల్లి నియోజకవర్గం కరువుతో చాలామంది రైతులు పట్టణాలకు వలస బాట పట్టారని,కొంతలో కొంత పాడి పరిశ్రమ,పట్టు పరిశ్రమ వారిని కొంత మేరకు ఆదుకుంటోందన్నారు.కావున రాబోయే రోజులలో భూగర్భ జలాలు పెరిగి రైతులు విరివిగా పంటలను పండించి పాల ఉత్పత్తిని పెంచే దిశగా కృషి చేసిన ఎన్డీఏ ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి,జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకిఅలాగే ఈ ప్రాంత ప్రయోజనాల కోసం రాయలసీమ వాణిని గట్టిగా వినిపించి రాయలసీమ నుండే అధ్యక్షుని పర్యటన ప్రారంభించిన మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్,అలాగే నిరంతరం జనక్షేమమే తన క్షేమంగా భావించే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తదితరులకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.అ లాగే కాలువ పనులు పూర్తయినందున,ఈ ప్రాంతానికి మేలు కలిగే విధంగా బాహుదానదికి మరియు తెట్టు వంకకు అనుసంధానం చేయడం ద్వారా నిమ్మనపల్లి ప్రాజెక్టుకు చిన్నతిప్పసముద్రం చెరువుకు నిరంతరం నీరంది,ఆ ప్రాంత రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని ఆశిస్తూ ఈ విషయాన్ని స్థానిక శాసనసభ్యులు షాజహాన్ బాషా ద్వారా జలవనరుల శాఖ మంత్రికి మరియు ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు.అలాగే ఈ కూటమి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి కృష్ణానది బ్యాక్ వాటర్ ద్వారా రాయలసీమ సస్యశ్యామలమై రైతు పచ్చగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన చేనేత వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర,భారతీయ జనతా పార్టీ మదనపల్లె రూరల్ మండల అధ్యక్షులు తరిగొండ వెంకటరమణారెడ్డి,శివ తదితరులు పాల్గొన్నారు.